

రాజాపూర్ : గుండ్లపొట్లపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



మిడ్జిల్ : వేములలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జడ్చర్లటౌన్ : 9వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు

# జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- కారు గుర్తుకు ఓటేసి లక్ష్మారెడ్డిని గెలిపించండి
- వాడవాడల్లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

జడ్చర్లటౌన్, అక్టోబర్ 28 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించి.. జడ్చర్ల ఎమ్మెల్యేగా మరోసారి లక్ష్మారెడ్డిని గెలిపించండంటూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శనివారం కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికెళ్లి ఓటర్లను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలను అందుతాయని ప్రజలకు వివరించారు. అలాగే బీఆర్ఎస్ శ్రేణులు గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందించి సంక్షేమ పథకాలను గురించి అవగాహన కల్పించారు. జడ్చర్ల అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించి జడ్చర్ల అభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ శ్రేణులు ఓటర్లను కలిసి ప్రచారం చేస్తున్నారు. పలువార్డుల్లో ఓటర్లు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీకే తమ మద్దతు ఉంటుందని భరోసానిస్తున్నారు.

### రాజాపూర్‌లో..

రాజాపూర్, అక్టోబర్ 28 : పేదల కష్టాలను గుర్తించి అండగా ఉండి అన్నివిధాల అదుకునేది కేవలం కారు గుర్తు గులాబీ పార్టేనని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ మోహన్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని గుండ్లపోట్లపల్లి, బీబీనగర్, ఖానాపూర్ గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ కారుగుర్తకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, యూత్‌వింగ్ అధ్యక్షుడు వెంకటేశ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, సర్పంచులు రాఘవేందర్‌రెడ్డి, గోవింద్‌నాయక్, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

### మిడ్జిల్‌లో..

మిడ్జిల్, అక్టోబర్ 28 : ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జంగిరెడ్డి  అన్నారు. శనివారం మండలంలోని వేముల, వాడ్యాల్, దోనూర్, కొత్తపల్లి, చిల్వేర్ తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు జోరుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో ఇంటింటికీ వివరించారు. పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సుధాబాల్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, బాలు, శ్రీనివాసులుగుప్తా, జైపాల్‌రెడ్డి, సత్యంగుప్త, రవికుమార్, శ్రీనివాసులు, ఎల్లయ్యయాదవ్, శివప్రసాద్, వెంకట్‌సాగర్, కాడయ్య, సుకుమార్, భిక్షపతి, బుచ్చయ్య, బంగారు, చంద్రయ్య, భీమ్‌రాజు, వెంకటయ్య, నవీనాచారి, గోపాల్, జగన్‌గౌడ్, ఉదయ్‌కుమార్, అయ్యప్ప, నర్సింహా, రాము, నాగరాజు, కుమార్, శివ, రాజు, ఆంజనేయులు గ్రామస్తులు ఉన్నారు.



బాల్యలోకతండాలో ప్రచారం చేస్తున్న నాయకులు

### ఊర్కొండలో..

ఊర్కొండ, అక్టోబర్ 28 : ప్రచారంలో బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదని ఎంపీపీ రాధజంగయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వీరారెడ్డి అన్నారు. మండలంలోని బాల్యలోకతండాలో శనివారం నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముచ్చటగా మూడోసారి గెలుపే లక్ష్యంగా ప్రచారం సాగుతున్నదన్నారు. తండా సర్పంచ్, ఎంపీటీసీ గోపాల్‌గుప్తా ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.

## లక్ష్మారెడ్డికి లక్ష మెజార్టీ రావాలి

- యాదగిరి గుట్టకు పాదయాత్రగా బయలుదేరిన నాయకులు

నవాబ్‌పేట, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ పార్టీ జడ్చర్ల అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లక్ష మెజార్టీతో గెలుపొందాలని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలని కోరుతూ కొల్లూరు బీఆర్ఎస్ నాయకులు శనివారం గ్రామం నుంచి యాదగిరిగుట్టకు పాదయాత్రతో బయలుదేరి వెళ్లారు. బీఆర్ఎస్ కమిటీ గ్రామాధ్యక్షుడు రఘుగౌడ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బాలరాజు, లింగం, ఆంజనేయులు, మహేశ్, సురేశ్, ప్రవీణ్, నరేశ్, బాలు, సురేశ్, చందు, సాయి తదితరులు పాదయాత్రతో బయలుదేరి వెళ్లారు. జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు గ్రామంలో జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ స్వరూప, సర్పంచ్ సౌజన్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చందర్‌నాయక్, డీసీఎంఎస్ మాజీ వైస్‌చైర్మన్ రాంప్రసాద్, నాయకులు రఘు, మల్లయ్య, డీఎన్ రావు, కృష్ణయ్య పాల్గొన్నారు.

## 'స్థాయికి మించి మాట్లాడొద్దు'

రాజాపూర్, అక్టోబర్ 28 : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిపై కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు తమ స్థాయికి మించిన మాట్లాడాడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో  మాట్లాడారు.  శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడికి బీఫారం వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని బిడ్డా అన్ని మాట్లాడాడం సరైన పద్ధతికాదని, మాట్లాడేముందు తమస్థాయి ఏమిటో తెలుసుకోవాలని హితవుపలికారు. ఎమ్మెల్యేపై, బీఆర్ఎస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకులు క్రమశిక్షణ రహిత మాటలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేసీఆర్ సేవదళం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజునాయక్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు శేఖర్, నర్సింహ్మానాయక్, యాదయ్య, భాస్కర్, శ్రీశైలం పాల్గొన్నారు.

## రెండో రోజూ కొనసాగిన పీవో, ఏపీవోల శిక్షణ

జడ్చర్ల, అక్టోబర్ 28 : వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం రెండో రోజు జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల విధులపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమానికి మొత్తం ఏడు వందల మంది అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి ఈవీఎంలు, వీవీప్యాట్‌లపై శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా ఎన్నికల పోలింగ్ స్టేషన్‌లో వారు వ్యవహరించాల్సిన తీరుతెన్నులు, ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై పూర్తి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంఈవో మంజులాదేవి, డిప్యూటీ తాసీల్దార్ రాజీవ్‌రెడ్డి, ఆర్ఐలు రాఘవేంద్ర, సలావుద్దీన్, పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

బాలానగర్, అక్టోబర్ 28 : మండలంలోని గంగాధర్‌పల్లి గ్రామానికి చెందిన సత్తయ్య(46) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ అభిమాన్యురెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి, అంత్యక్రియల కోసం రూ.5వేలు ప్రకటించగా శనివారం బీఆర్ఎస్ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు రవిశేఖర్, శివ, ఉన్నారు.

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



రాజాపూర్ : వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్న నాయకులు

రాజాపూర్/బాలానగర్/జడ్చర్లటౌన్, అక్టోబర్ 28 : రాజాపూర్, బాలానగర్, జడ్చర్ల మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో శనివారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్చర్ల ముడా డైరెక్టర్ శ్రీకాంత్, పరమటయ్య, వెంకటేశ్, వేణుగోపాల్, శ్రీను, శ్రీధర్, మహేశ్, హెచ్ఎం వెంకటేశ్, సర్పంచ్ కృష్ణయ్య, ఆ సంఘం సభ్యులు శేఖర్, రాజు, యాదయ్య, శ్రీనివాస్, నీలమ్మ, దస్తగిరి, సురేశ్ పాల్గొన్నారు.

## మాదాసి కురుమ సంఘం కమిటీ ఎన్నిక

బాలానగర్, అక్టోబర్ 28 : మండల కేంద్రంలో శనివారం జడ్చర్ల నియోజకవర్గ మాదాసి కురుమ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా కుర్వ శ్రీనివాస్, యువత అధ్యక్షుడిగా కుర్వరమేశ్, గౌరవ అధ్యక్షుడిగా జక్కా చంద్రమోహన్‌లను ఎన్నుకున్నారు. అనంతరం వారిని శాలువాలతో సన్మానించారు.

## తనిఖీల్లో రూ.79వేలు సీజ్

ఊర్కొండ, అక్టోబర్ 28 : వాహనాల తనిఖీల్లో రూ.79వేలు పట్టుబడినట్లు ఎస్సై లెనిన్ తెలిపారు. మండలంలోని ముచ్చర్లపల్లి సమీపంలో శనివారం చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా కొండ మల్లేపల్లికి చెందిన రామావత్ రాముు వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.79వేలు పట్టుబడ్డాయని, వీటిని సీజ్ చేసినట్లు తెలిపారు.

## క్రైం ఖబర్

### చికిత్సపొందుతూ
## ఇద్దరు మహిళలు మృతి

జడ్చర్లటౌన్, అక్టోబర్ 28 : వేర్వేరు దవాఖానలో చికిత్సపొందుతూ ఇద్దరు మహిళలు మృతి చెందిన ఘటనలు జడ్చర్ల మండలంలో శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై చంద్రమోహన్ కథనం మేరకు జడ్చర్ల మండలంలోని కిష్టారంలో పద్మమ్మ (56) శుక్రవారం రాత్రి ఇంట్లోనే ఎలుకల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం జడ్చర్ల సర్కారు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ ఆమె మృతిచెందింది. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. తరచుగా గుండె నొప్పి వస్తుండటాన్ని తట్టుకోలేక ఎలుకల మందు తాగి పద్మమ్మ ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై చెప్పారు. అదేవిధంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాతబజార్‌కు చెందిన మాధవి(44) ఈనెల 24న ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకోవడంతో తీవ్రంగా గాయపడింది. గమనించిన కుటుంబసభ్యులు ఆమెను హైదరాబాద్‌లోని ఉస్మానియా దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందినట్లు మృతురాలి కుమారుడు రవీంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

**మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ**

పాతబజార్‌లో నివాసముంటున్న మాధవి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి శనివారం మృతురాలి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. మృతురాలి కుటుంబానికి తమ వంతు అండగా ఉంటానని హామీనిచ్చారు.

### మహిళ అదృశ్యం

జడ్చర్లటౌన్, అక్టోబర్ 28 : పట్టణంలోని విజయనగర్‌కాలనీలో నివాసముంటున్న పూజిత అదృశ్యమైనట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. విజయనగర్‌కాలనీలో నివాసముంటున్న పూజిత ఈ నెల 26వ తేదీన గుడికి వెళ్తానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. ఆమె కోసం కుటుంబసభ్యులు గాలించినా ఆచూకీ దొరకలేదు. దీంతో ఆమె కుటుంబసభ్యులు శనివారం జడ్చర్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### మద్యం పట్టివేత

జడ్చర్లటౌన్, అక్టోబర్ 28 : పట్టణంలోని సరస్వతీనగర్‌కాలనీలోని ఓ కిరాణ దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు జడ్చర్ల పోలీసులు తెలిపారు. కిరాణ దుకాణంలో అక్రమంగా మద్యాన్ని నిల్వ ఉంచినట్లు తెలుసుకున్న పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. కిరాణ దుకాణంలో నిల్వ ఉన్న రూ.6వేలు విలువ గల మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు దుకాణ యాజమాని వెంకటేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి

నవాబ్‌పేట, అక్టోబర్ 28 : మండలంలోని బట్టోనిపల్లితండాకు చెందిన విస్లావత్ గోపాల్‌నాయక్ (50) గిరిజన రైతు విద్యుత్‌ఘాతానికి గురై మృతి చెందాడు. కాగా రైతు గోపాల్‌నాయక్ మృతికి ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్షమే కారణమని తండాకు చెందిన రైతులు, కుటుంబ సభ్యులు గోపాల్‌నాయక్ మృతదేహంతో కొల్లూరు సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. రైతు గోపాల్‌నాయక్ వ్యవసాయ పనుల నిమిత్తం తన పొలానికి వెళ్తుండగా ఒక్కసారిగా ఎల్‌టీ లైను తెగి కింద పడడంతో గోపాల్‌నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. గతంలో విద్యుత్ లైన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని ట్రాన్స్‌కో అధికారులకు పలుమార్లు వెల్లడించినా పట్టించుకోలేదని, వారి నిర్లక్షం కారణంతోనే విద్యుత్ ప్రమాదం జరిగిందని రైతులు ధర్నా నిర్వహించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని సంబంధిత శాఖ ఏడీ తౌర్యానాయక్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మృతుడు గోపాల్‌నాయక్‌కు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు. మృతుడి భార్య మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



గోపాల్‌నాయక్(ఫైల్)